17 వ

# సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,24 ఫిబ్రవరి 2024




# రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



- జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని
- బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల పోస్టర్లు విడుదల

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీ మేయర్ మరియు కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సుంకర పావని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాల పోస్టర్లు విడుదల చేసి, పోస్టర్లు, హోర్డింగ్స్ పలు ప్రచారమాధ్యమాల ద్వారా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతిఒక్కరి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని, అదే సమయంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పలు పరిశ్రమలను రాష్ట్రంలో పెట్టేందుకు ఆహ్వానించడం జరిగిందని, ఎంవోయులు కుదుర్చుకోవడం జరిగిందని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు దోహదపడేలా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని సుంకర పావని పిలుపునిచ్చారు.

# కాసుల వర్షం









- బడ్జెట్‌ల సీజన్
- దేవాదాయ అధికారుల పంట పండింది

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** దేవాదాయశాఖలో అధికారులకు కాసుల వర్షం కురుస్తోంది. వస్తున్న డబ్బులు ఏం చేసుకోవాలో తెలియని స్థాయిలో డబ్బులు వచ్చిపడుతున్నాయి. ఇదంతాఎందుకు అనుకుంటున్నారా .. ఇది బడ్జెట్ సీజన్. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండో వారం నుంచి మార్చిలోగా 6సి ఆలయం నుంచి 6ఏ ఆలయం వరకు ప్రతి సంస్థ, ఆలయం ఉన్నతాధికారుల నుంచి నుంచి బడ్జెట్ ఆమోదం పొందాలి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిఈవోలు అధికారులకు బడ్జెట్ ప్రతిపాదనలు పంపుతున్నారు.

ఆ ఏడాదిలో ఏయే ఖర్చులు చేయాలి,వేతనాలు ,జీతాలు, కరెంట్ బిల్లులతో పాటు త్సవాలు,పండుగలు, వార్షికోత్సవాలు, కళ్యాణాలు, బ్రహ్మోత్సవాలు, పడితరం,నందాదీపం ఇలా ఏడాది పొడవునా చేసే ఖర్చులకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. బడ్జెట్ ఆమోదం పొందిన తరువాత మాత్రమే వాటిని ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుంది. లేనిపక్షంలో రూపాయి కూడా డ్రా చేసే అవకాశం ఉండదు. ఆలయ ఈవోలు బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేయాలంటే బడ్జెట్ ఆమోదప్రతులు కూడా బ్యాంకర్లకు చూపించాలి. దీనికి అదనంగా ప్రతి నెల కూడా ఆ నెలకు చేసే ఖర్చులకు కూడా అనుమతి పొందాలి. ఏడాదికోసారి ఇచ్చే బడ్జెట్‌కు సంబంధించి కింది నుంచిపై వరకుఅధికారులుభారీఎత్తున మామూళ్ళు వసూలుచేస్తున్నారు. ఒక్కో అధికారికి కోట్ల రూపాయలు వచ్చి పడుతున్నాయి. ముడుపులు ఇవ్వనిదే, చేతులు తడపనిదే బడ్జెట్‌కుఆమోదం లభించడం లేదని పలువురు వెల్లడించారు. ముఖ్యంగా ఆశాఖకార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్‌లు చక్రం తిప్పుతున్నారని, కింద నుంచి పైవరకు మామూళ్ళు అందిన తర్వాతే ఫైళ్ళు పెడుతున్నారని ఈఓలు చెబున్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ఆనవాయితీ. అయితే ఈసారి రేటు పెంచేసారన్నది ఈఓ ల ఆరోపణ. ఆ ఆలయం లేదా




సత్రం, సంస్థ ఏడాదికి ఎంత ఖర్చు చేస్తుందో దానిని బట్టి పర్సంటేజ్ వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బడ్జెట్ల సీజన్ వచ్చిందంటే అధికారుల ఆనందానికి హద్దులు ఉండవు. ఒక్కసారిగా నోట్ల కట్టలు వచ్చి పడతాయి. దీంతో ఎవరి కళ్ళు తమపై పడకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. కొందరు అధికారులు అయితే ఫలానా వారి చేతికి డబ్బులు ఇవ్వండి అంటూ ఏజెంట్లను పెట్టుకుని కింది స్థాయి ఉద్యోగుల ద్వారా చెప్పిస్తున్నారు. వారికి ఇచ్చిన మామూళ్ళు తమ జీతాల నుంచి ఖర్చు చేయలేము కదా. పైగా ప్రతినెల ఆడిటర్లకు కూడా ప్రీఆడిట్ కోసం మామూళ్ళు ఇవ్వాలి. అందుకోసమే తప్పుడు ఖర్చులు రాయాల్సి వస్తోంది. ఎంతో కొంత మాకు మిగలాలి కదా అని గ్రేడ్ వన్ ఈవో ఒకరు వెల్లడించారు. దీనిని బట్టి బడ్జెట్ పేరిట ఉన్నతాధికారులు దేవాదాయశాఖలో ఎంత మేర దోపిడీ చేస్తున్నారో అవగతం అవుతోంది.

# ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలి

- జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి నాగార్జున





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల వార్తల ప్రచురణ, ప్రసారాల్లో ఎన్నికల్ కమీషన్ సూచించిన నిష్పాక్షికత, నిబద్ధతా సూచనలను పాటిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కాకినాడ డి.నాగార్జున మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద హాలులో రానున్న ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల నిర్వహణ విభాగానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్, మోనిటరింగ్ కమిటీ (యంసియంసి) ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కమిటీ కన్వీనర్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున ఎన్నికల సందర్భంగా యంసియంసి ప్రధాన విధులు, కలెక్టరేట్ లో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల మీడియా సెంటర్ అందించే సమాచార సేవలు, సదుపాయాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రధాన్యమైన ఎన్నికల ప్రక్రియలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడం, ప్రతి ఓటరూ తన ఓటు హక్కును వినియోగించుకునేట్లు మీడియా చైతన్య పరచాలని ఆయన కోరారు. అలాగే ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందని, ఎన్నికల వార్తల సేకరణ నిమిత్తం మీడియా ప్రతినిధులకు పోలింగ్, కౌంటింగ్ పాసులు కమీషన్ జారీ చేస్తుందని తెలిపారు. ఎన్నికల వార్తలు వాస్తవికతను ప్రతిబింబించాలని, పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ పోకడలపై ఎన్నికల్ కమీషన్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రసారం చేసే అడ్వర్టైజుమెంట్‌లకు ముందుగా ఎంసిఎంసి ద్వారా ప్రీసర్టిఫికేషన్ తప్పనిసరని తెలియజేశారు. యంసియంసి సోషల్ మీడియా నిపుణులు, ప్రొపెసర్ జివిఆర్ మూర్తి మాట్లాడుతూ భాద్యతారహితమైన సోషల్ మీడియా వార్తల వల్ల ఎన్నికలలో కలిగే నష్టాలను, పేక్ వార్తలను గుర్తించే విధానం, అటువంటి అసత్య, దురుద్దేశపూరిత వార్తలను పోస్ట్ చేసేవారిని గుర్తించి అటువంటివారిపై చేపట్టే చర్యలు గురించి మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుడా వైస్ చైర్మన్ పి.కృష్ణమూర్తి, సబ్బెళ్ల శివన్నారాయణరెడ్డి, నోడల్ అధికారి డిఎల్డిఓ, కాకినాడ పి.నారాయణమూర్తి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ వి ఎమ్ గోడౌన్ తనిఖీలు

- భద్రత చర్యలు, సీ సీ కెమెరాల వ్యవస్థ పరిశీలనా
- హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఈవిఎమ్ గోడౌన్‌ల యొక్క సాధారణ తనిఖీల్లోభాగంగాతూర్పు గోదావరి జిల్లాకు సంబందించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గొడౌన్ ను తనిఖీ చెయ్యడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కె.మాధవీలత తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్‌లో ఏర్పాటు చేసిన ఈ వి ఎమ్స్ భద్రపరచిన గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శక మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎన్నికల గోడౌన్ ను తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లు సిసి కలెక్టర్ తెలిపారు. పోలీసు భద్రత తో పాటు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. మూడు షిఫ్ట్‌లలో పోలీసు భద్రత సీసి కెమెరాల నిరంతరం పర్య వేక్షణ చేసుకున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఎ.చైత్ర వర్షిణి, ఏస్‌డి సీఆర్.. కృష్ణనాయక్,డిప్యూటీతహసీల్దార్ ఎమ్.పవన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులుకాంగ్రెస్-నలబాటి రమేష్ (శ్యామ్), వైయస్ ఆర్‌సీపీ- వై రాజశేఖర్, రాయుడు గణేష్,టిడిపి - సిహెచ్ శ్రీనివాసరావు,బిజెపి-బి.రామచంద్రరావు,కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

# సామాజిక స్ఫూర్తి


- నలుగురికి ఎంప్లాయిమెంట్ -లేహా రెస్టారెంట్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** సామాజిక స్ఫూర్తి, ఓ నలుగురికి ఎంప్లాయిమెంట్, చదువు చది వినా !ఉద్యోగంలేదు. ఐనా ఇబ్బ ంది పడలేదు. కన్న తల్లిదం డ్రుల కు కొండంత అండగా నిలిచాడు. తన ప్రాణ సమానమైన సోదరు డు, కూతురు పేరుమీద ఒక "లేహా" రెస్టారెంట్ "ఫుడ్‌కోర్టు" ఏర్పాటు చేశారు. ఆ రెస్టారెంట్లో నలుగురు వ్యక్తులకు ఉపాధి, కల్పించారు. అద్భుతమైన రుచులను ఏజెన్సీలో పరిచయం చేశారు. స్వశక్తితో నిలబడలనే ఏకైక తపన ఆయన కష్టంలో కనిపిస్తుంది. వయస్సు తక్కువే కానీ ఆలోచన పెద్దది. అద్భుతమైన పలకరింపు, మృదుస్వభావం, ఆయనకు అదనపు బలం, వరరామచంద్రాపురం, మండలంలోని రేఖపల్లిలో ఆకర్షణీయంగా ఏర్పాటుచేశారు. తిందాంరా!....(లేహా రెస్టారెంట్) ఈ ఏజెన్సీలో అతి తక్కువ పాప్లేషన్ ఉన్న వరరామచంద్రాపురంలో గట్టి పట్టుదలతో ఏర్పాటుచేయడం ఆయనకున్న ధైర్య సాహసాలు మెచ్చుకోక తప్పదు. నలుగురికి సహాయం చేయాలి!ఏదో సాధించాలని తపన విస్మయానికి గురి చేస్తుంది. అన్నీ తక్కువ రేట్లకే అందిస్తూ!మంచి పేరుతో పాటు, గౌరవాన్ని కూడా పొందుతున్నారు. ఇడ్లి, వడ, బోండా, పూరి, దోశ, ఉల్లి దోశ, కారందోశ, మషాలదోశ,చికెన్ ప్రయిడ్ రైస్,దమ్ము బిరియాని, నాటు కోడి చికెన్ తో రాగిసంకటి,అద్భుతమైన రుచుల కొలువు,లేహా రెస్టారెంట్, ఇంతకీ ఎవరా యజమాని అనుకుంటున్నారా! నలుగురి కోసం ఉండాలనే సంకల్పంతో ఉన్న వ్యక్తి పేరు మాచర్ల కేశవరావు,అల్లూరి సీతారామరాజుజిల్లా,వరరామచంద్రాపురం ,మండలం,రేఖపల్లి గ్రామం,దినదినాభివృద్ధి చెందాలని ఆశిద్దాం...

# పిఠాపురం టీడీపీలో కాపు సామాజికవర్గ స్థానమెక్కడ...?

- పిఠాపురం నియోజవర్గంలో అధికంగా ఉన్న కాపు సామాజికవర్గం
- వైస్సార్సీపీ, జనసేనల నుండి నియోజకవర్గ ఇంచార్జిలుగా ఉన్న కాపు నేతలు
- పిఠాపురం టీడీపీలో కానరాని నియోజకవర్గ స్థాయి కాపు నాయకులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం టిడిపిలో కాపుల స్థానం ఎక్కడ అన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుండి బలంగా వినిపిస్తున్న ప్రశ్న. కాపు సామాజికవర్గం బలంగా ఉన్న పిఠాపురం నియోజకవర్గంలో కాపు నేతలకు ఆయా ప్రధానరాజకీయపార్టీలుతగినప్రాధాన్యత నిస్తూ.. .కీలకమైన బాధ్యతలు అప్పగిస్తూ ఉంటాయి. ఇదే సాంప్రదాయాన్ని ఎప్పటి నుండో ఆయా రాజకీయ పార్టీలు కొనసాగిస్తూ వస్తున్నాయి. ఇప్పటికీ వైఎస్ఆర్సిపి, జనసేన పార్టీలు అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ... తమ పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జులుగా కాపు నాయకులైన వంగా గీతా విశ్వనాథ్, తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ను నియమించాయి. కానీ టిడిపిలో కాపు నాయకులకు స్థానం ఎక్కడన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుండి బలంగా వినిపిస్తుంది. ఆ పార్టీకి పిఠాపురం నియోజకవర్గం నుండి బలమైన నాయకుడు లేకనే వేరే సామాజికవర్గానికి చెందిన వర్మను కొనసాగిస్తున్నారా అన్న సందేహాలకు అవుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన బలమైన కాపు నేతలు టిడిపిని వీడి ఇతర పార్టీలో చేరిపోయారు. ప్రస్తుత టిడిపి ఇన్చార్జ్ వర్మ ఇక్కడ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి తెలుగుదేశం పార్టీ ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయకుండా... అధిష్టానానికి మింగుడు పడని నియోజకవర్గంగా మారింది అనడంలో సందేహం లేదు. సాధారణంగా సెంటిమెంట్‌కి కూడా కరిగిపోయే స్వభావం ఉన్న పిఠాపురం నియోజవర్గ ప్రజలు 2014 ఎన్నికల్లో తనకు సీటు ఇవ్వకుండా చంద్రబాబు మోసం చేశాడు అంటూ...కన్నీరు పెట్టుకున్న ఎస్.వి.ఎస్.ఎన్. వర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. గెలిచిన అనంతరం ఆయన నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటూ... మరలా టిడిపి గూటికి చేరారు. అది కేవలం సెంటిమెంట్ ద్వారా వచ్చిన గెలుపే గాని, ఆయన సొంత బలం కాదన్నది ఇక్కడి ప్రజల మాట. ఆ గెలుపును అధిష్టానానికి చూపిస్తూ... నియోజకవర్గంలో ఉన్న కాపు నేతలు అంతా తన వెంటే ఉన్నారని చెప్పుకుంటూ తిరుగుతున్నారని కాపు సామాజికవర్గ నేతలు విమర్శిస్తున్నారు. టిడిపి, జనసేనల మధ్య పొత్తు ఒప్పందం కుదిరిన నేపథ్యంలో.. జనసేన కేటాయించే సీట్లలో కాపు సామాజికవర్గం బలంగా ఉన్న పిఠాపురం నియోజవర్గం ముందు వరుసలో ఉంటుందనడంలో సందేహం లేదు. టిడిపి అధినేత చంద్రబాబు పిఠాపురం సీటును కాపు సామాజికవర్గానికి కేటాయించక పోతే... ఆ సామాజికవర్గ ఓట్ల ప్రభావం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలపై బలంగా పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికే నియోజకవర్గంలో ఏ పార్టీ అయినా సరే... పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును కాపు సామాజిక వర్గానికే కేటాయించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తుంది. కాపులు బలంగా ఉన్న పిఠాపురం లాంటి చోట సీటు ఆ సామాజికవర్గానికి కాకుండా మరొకరికి ఇచ్చి టిడిపి, జనసేన అధిష్టానాలు ప్రయోగాలు చేపట్టే పరిస్థితిలో లేవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పిఠాపురం స్థానాన్ని కాపు సామాజికవర్గానికి కేటాయిస్తే.. అదే గడ్డపై అదే కాపు సామాజికవర్గాన్ని ఓడించడానికిసాహసిస్తారాఅన్న ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. ఇప్పటికైనా టిడిపి, జనసేన అధిష్టానాలు పిఠాపురం సీటును కాపు సామాజిక వర్గానికి మాత్రమే ఇవ్వాలన్న డిమాండ్ ను ఇక్కడ నాయకులు బలంగా వినిపిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రధానంగా వైఎస్ఆర్సిపి, జనసేనల మధ్య ద్విముఖ పోరు ఖాయంగా కనిపిస్తుంది. ఇరు పార్టీల నుండి కాపు సామాజికవర్గ నేతలు పోటీలో ఉండే అవకాశం ఉంది. తాను కూడా పోటీలో ఉంటానంటూ...ఇప్పటికే గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్న ఆ మూడవ నేత స్వతంత్ర అభ్యర్థిగాను లేదా మరొక పార్టీనుండి బరిలో నిలిచి కాపు సామాజికవర్గ నేతలను ఢీకొనేందుకు గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారన్న టాక్ వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో పిఠాపురం టిడిపిలో కాపుల స్థానం ఎక్కడ అన్న ప్రశ్న ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.

# జగన్ పాలనలో మారుతున్న గ్రామాల రూపురేఖలు

- చిర్ల జగ్గిరెడ్డి
- పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలలో పాల్గొన్న ఎమ్మెల్యే





**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు సమూలంగా మారుతున్నాయి అనడానికి గోపాలపురం గ్రామం ఒక చక్కని ఉదాహరణ అని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం గోపాలపురం గ్రామంలో చిర్ల పర్యటిస్తూ పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థా పనలు చేశారు. పుట్టిన గ్రామానికి, అక్కున చేర్చుకుంటున్న నియోజ కవర్గ ప్రజలకు ఎంత చేసినా తక్కువే అని, సుమారు 2,900 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించామని, ఇంకా చేయవలసిన పనుల చాలా ఉన్నాయని అవి కూడా చేసి చూపిస్తామన్నారు. ఎలాంటి జన్మభూమి కమిటీల సిఫార్సులు, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజల బాంక్ ఖాతాలలోకే జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా గోపాలపురం గ్రామంలో సుమారు 58 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, సుమారు 50 కోట్ల రూపాయలతో గోపాలపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు ప్రతిపాదనలు పంపడం, దానికి సంబంధించిన సర్వే 8 లక్షల రూపాయలతో పూర్తిచేయడం జరిగిందని తెలియచేశారు. గోపాలపురం గ్రామంలోని 3 గ్రామ సచివాలయాల పరిధిలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు 57 కోట్ల 5 లక్షల 60 వేల 758 రూపాయలు లబ్ధిచేకూర్చడం జరిగింది అని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భవిస్తూ సంక్షేమ పథకాలు నేరుగా మన ఇంటికే పంపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే 2024లో జరిగే ఎన్నికలలో ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇదిలా వుంటే, పాఠశాల భవనానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తండ్రి సోమ సుందర్ రెడ్డి పేరు పెట్టడాన్ని కొంతమంది దళితులు వ్యతిరేకించారు.

# కాకినాడ రూరల్ సీటు ఎవరికిచ్చినా కలిసి పనిచేస్తాం

- మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ అసెంబ్లీ సీటు టీడీపీ-జనసేన పొత్తులో భాగంగా ఎవరికి కేటాయించినా కలిసి పనిచేయాలని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని కాకినాడ రూరల్ మాజీఎమ్మెల్యేపిల్లిఅనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు తెలిపారు. శుక్రవారం రూరర్‌లోని వలసపాకల గ్రామంలో పిల్లి దంపతులువిలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ రూరల్ సీటు శెట్టిబలిజ సామాజికవర్గానికి కేటాయిస్తూ వస్తున్నారని, అయితే ఈసారి పొత్తులో భాగంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలియడంతో కొందరు తమ పార్టీకి చెందిన నేతలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. తాజాగా తమ పార్టీకి చెందిన నాయకులు తమ కుటుంబానికి టీడీపీ టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో ఇతర పార్టీలకు కేటాయిస్తే వారికి పనిచేయనని చెప్పడం కేవలం తన మీద ఉన్న అభిమానమేనన్నారు. సీఎం జగన్ ప్రజలను పీడిస్తున్నాడని అతనికి జరగనున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పూర్తిస్థాయి క్షేత్రస్థాయి ప్రచారంలో ప్రత్యక్షంగా ఉంటామని చెప్పారు. తమ కుటుంబం తెలుగుదేశం పార్టీని వదిలేది లేదంటూ పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి లు స్పష్టం చేశారు.

# బహిరంగ చర్చ, సత్య ప్రమాణమా దేనికైనా సిద్ధం : నల్లమిల్లి

- ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి లేఖను అందించిన మాజీ ఎమ్మెల్యే



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ఎదుటి వ్యక్తిపై నిందలు వేయడం కాదని, అభివృద్ధి పైన, అవినీతిపైన బహిరంగ చర్చకు రావాలని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సవాల్ విసిరారు. ఎన్నిసార్లు పిలిచిన బహిరంగ చర్చకు రావడంలేదని అందుకే స్వయంగా ఎమ్మెల్యే ఇంటికెళ్లి లేఖను అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యే నాపై అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని అప్పట్లో ఎమ్మెల్యే సత్య ప్రమాణానికి రావాలని నాపై సవాల్ చేయడం, ఆ సవాళ్లు నేను స్వీకరించి బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సత్య ప్రమాణం చేయడం జరిగిందని అన్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యే అధికారం చేపట్టినప్పటి నుండి కొన్ని కోట్ల రూపాయలు అవినీతి చేశాడని ఎమ్మెల్యే చేసిన అవినీతిని సాక్షాదారాలతో సహా నిరూపించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, అవినీతిపైన, అభివృద్ధి పైన ఎమ్మెల్యే చర్చకి రావాలని, లేకుంటే సత్య ప్రమాణానికైనా రావాలని అన్నారు. ఏ విధమైన అవినీతికి పాల్పడకుండా ఉంటే బహిరంగ చర్చకు రావడానికి భయం ఎందుకు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సవాళ్లు ప్రతి సవాళ్లతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నేను చేసిన ఆరోపణలపై "బహిరంగ చర్చకు సిద్ధం....","సత్య ప్రమాణానికి సిద్ధం" లేదా "రెండింటికి సిద్ధం" అని నల్లమిల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలు, అనపర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛండీహెూమంలో పాల్గొన్న ఛైర్మన్, అసిస్టెంట్ కమీషనర్



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్ధానం నందు శుక్రవారం దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు కార్పో'రేట్' విద్య ఉచితం



- ఎంఇఓలు ప్రభాకర శర్మ, చౌదరి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద పిల్లలకు 25శాతం సీట్లు ఉచిత ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని, పెద్దాపురం మండల విద్యాశాఖాధికారులు ప్రభాకరశర్మ, బి.ఆర్.కె.చౌదరిలు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టీ వర్గాల పిల్లలు, అనాధలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వారు తెలిపారు. తమ నివాస ప్రాంతాలుకు సమీపంలో ఐబి, సిబి, ఎస్ఇ, ఐసిఎస్ఇ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఈ నెల 23వ తేది నుంచి మార్చ్ 14వ తేది లోపు మీసేవ లేదా దగ్గరలోని సచివాలయం లేదా, నెట్ సెంటర్‌లలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ ఆధార్, ఇతర ధృవపత్రాలతో (జనన ధృవీకరణపత్రం) http://cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599 ను సంప్రదించాలని ఎంఇఓలు శర్మ, చౌదరిలు తెలిపారు.

# స్వచ్ఛత మనందరి బాధ్యత



- రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పారిశుధ్యం నివారణే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం
- గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కొరకు మెరుగైన పారిశుధ్య నిర్వహణ చర్యలు
- జగనన్న స్వచ్ఛ సంకల్పానికి మేము సైతం
- గత నెల రోజులుగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామ వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ
- స్వయంగా చీపురు పట్టి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ : రాజమండ్రి రూరల్ నియోజకవర్గం లో ప్రతి గ్రామాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు మెరుగైన శానిటేషన్ కొరకు ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం, సాటిలైట్ సిటీ గ్రామంలో మంత్రి



వేణుగోపాలకృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసు కోవడం తోపాటు, డ్రైనేజీ మురుగు నీరుపారుదల, పారిశుద్ధ సమస్య పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ పారిశుధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి డ్రైనేజీలను శుభ్రం చేశారు. అనంతరం మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో

గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పర్యటిస్తూ సమస్యలు పరిష్కార దిశగా సభ్యులు తీసుకుంటున్న మన్నారు. గ్రామాలు స్వచ్ఛతతో మెరుగైన పారిశుద్ధ్యం ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులు నియోజకవర్గ నాయకులు ఎంతో బాధ్యతగా స్ఫూర్తిదాయకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న సంకల్పానికి మేము సైతం అనే విధంగా రాష్ట్రానికి ఆదర్శంగా రూరల్ నియోజకవర్గం లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందరి భాగస్వామ్యం తో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. గడిచిన 5 ఏళ్లలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనందున నిధులు లేమితో స్వచ్ఛత లోపం కనబడుతోందన్నారు. వాటిని సమర్థ నాయకత్వం ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయంతో పనిచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా.. పేదరికం నిర్మూలన చేయలేకపోయారని, పేదరిక నిర్మూలనకు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పాటు విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ను ఇచ్చారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసి పేదలకు ఆరోగ్య, ఆర్థిక భద్రతలకు భరోసా కల్పించిన ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. తండ్రి బాటలో నేడు తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటి ముందుకే సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ఎంపీడీవో డి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శానిటేషన్ నిర్వహించిన పారిశుద్య సిబ్బంది



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో స్థానిక 27, 13, 2 వార్డులలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పూడిక తీతలుతో పాటు, పలు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి, వార్డులలోని ప్రజలకు శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ మేస్త్రిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై దాడులను ఖండించాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన



కాకినాడ,మేజర్‌న్యూస్ :జర్నలిస్టులపై దాడులను ఖండించాలంటూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, ఎ.పి.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమల శెట్టి నాగేశ్వరరావు, ఐ.ఎన్.టి.యు. ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు,సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరిగాయన్నారు.ప్రజలెదుర్కొంటున్న సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటున్న జర్నలిస్టులపై ప్రభుత్వాలు దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా నాయకులు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించి వేస్తున్నారని విమర్శించారు. ప్రజాగళాలపై జరుగుతున్న నిర్బంధ కాండను ప్రజలంతా నిరసించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సి.హెచ్. అజయ్ కుమార్, కె.వీరబాబు, చైతన్య రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే.సింహాచలం, సిఐటియు నాయకులు సి.హెచ్. రాజ్ కుమార్, మలకా రమణ, టి.రాజా, మేడిశెట్టి వెంకటరమణ, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తుక శ్రీను, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు సిహెచ్. సత్యన్నారాయణ రాజు, కాంగ్రెస్ యూత్ మహిళా నాయకురాలు బొజ్జా ఐశ్వర్య, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు, కాకినాడ బ్యాంక్ ఎంప్లాయిస్ లీడర్ కే. ఆదినారాయణమూర్తి, పెద్దిరెడ్ల సత్యనారాయణ, సాఖా రామకృష్ణ, పి.ఎస్ నారాయణ, బంగారు రాజేష్, ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రాయుడు మోజెస్, ఏఐసిసిటియు జిల్లా నాయకులు నరసరాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఫోకస్..

- ఎలక్షన్స్ (ఓటింగ్)బూతుల పరిశీలన
- తహశీల్ధార్ సయ్యద్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : బాధ్యతలు స్వీకరి ంచి తక్కువ రోజులే కానీ సమస్యలు గుర్తించడంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వర రామచ ంద్రాపురం, తహశీ ల్దార్, సయ్యద్ మౌలానా ఫాజి ల్, శుక్రవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఉమ్మడి వరం పి.ఎస్.నెంబర్382 పోలింగ్ స్టేషన్ పరిశీలి ంచారు. గ్రామంలోని,ఎం.పి.పి.పాఠశాలను సందర్శించడం జరిగింది. బాత్ రూమ్,తలుపులు అక్కడ జరిగిన పనిని పరిశీలించి విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిడ్డే మిల్స్,వంటలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.తమ్మాయిపేట,పి.ఎస్.నెంబర్383 జి.వి.వి.కె. ఏ.ఎం.ఎఫ్.పొగ్రెస్ డోర్స్ రీపేర్,పరిశీలించారు.వివరాలు సేకరించారు. రామవరం, పి.ఎస్, నెంబర్ 372, ఎం.పి.పి.ఎస్. రామవరం పాఠశాలలో ఏ.ఎం.ఎఫ్. తలుపులు, కిటికీలు,రిపేర్‌పరిశీలించారు.రాబోవు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బూతులను,అక్కడి వసతులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులకు, సూచనలు చేశారు. ఈపరిశీలన కార్యక్రమంలో ఆర్.ఐ.రామకృష్ణ, రెవిన్యూ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్న గెలుపులో సేవాదళ్ విభాగం కీలకం కావాలి

- తోట నరసింహం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : మరో 50 రోజులలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో, జగనన్న మరొకసారి ముఖ్యమంత్రి అవ్వడంలో వై యస్ ఆర్ సేవాదళ్ విభాగం కీలకం కావాలని మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట సమన్వయకర్త తోట నరసింహం అన్నారు. ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పార్టీ సీనియర్ నేత, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ వై యస్ ఆర్ సేవాదళ్ విభాగం కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వై యస్ ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి సేవాదళ్ విభాగం సభ్యులు పనిచేసి జగన్‌గారు చెప్పిన విధంగా రెండు బటన్‌లు ఓటర్లు నొక్కేలా చేసి తనను, ఎంపీ సునీల్‌ని గెలిపించాలని కోరారు. గెలిచాక సేవాదళ్ విభాగ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యతనిస్తానని తెలియజేసారు. మరో ముఖ్య అతిథి సేవాదళ్ విభాగం ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ సి హెచ్ వెంకట్రాయుడు మాట్లాడుతూ జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గంలోనే మొట్టమొదటి మీటింగ్ జగ్గంపేట నియోజకవర్గంలోనే జరిగిందని సహకరించిన తోట నరసింహం గారికి, ఒమ్మి రఘురామ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నేత అత్తులూరి సాయిబాబు మాట్లాడుతూ జగ్గంపేటలోనే పార్టీ ఆవిర్భావం జరిగిందని పార్టీ గెలుపుకు అందరూ కృషి చేసి హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత తోట రాంజీ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వెంకట రమణ, నాలుగు మండలాల సేవాదళ్ అధ్యక్షులు కీలపర్తి వీరబాబు, సుంకవల్లి శ్రీనివాసు, నరాలశెట్టి నరసయ్య,కర్రి నారాయణమూర్తి,జగ్గంపేట టౌన్ కన్వీనర్ గొల్లపల్లి శ్రీను, ఎంపీపీ చలగళ్ల దొరబాబు, మద్దిపట్ల రామకృష్ణ,రామకుర్తి మూర్తి, పాము సూరిబాబు, తాళ్లూరు మధుకుమార్, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సేవాదళ్ కార్యకర్తలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అకాడమిక్ ఇంప్రూవ్మెంట్ లేకపోతే చర్యలు తీసుకుంటాం

- జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతి పాఠశాలలోని అకాడమిక్ పరంగా ప్రతి విద్యార్థి తరగతుల వారిగా ఇంప్రూవ్మెంట్ లేకపోతే సంబంధిత ప్రధానోపాధ్యాయులు టీచర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ హెచ్చరించారు. శుక్రవారం సామర్లకోట మండలం అచ్చంపేట యుపి పాఠశాలను నవర జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో పి రమేష్ మాట్లాడుతూ అకాడమిక్ ఇంప్రూవ్మెంట్లో భాగంగా ప్రతి విద్యార్థి చదవడం రాయడం ఖచ్చితంగా ఉండాలని అన్నారు . ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ తరగతి వారిగా ఫిబ్రవరి సిలబస్ అనుగుణంగా పూర్తి చేయాలని అన్నారు అటువంటి సిలబస్ పూర్తికాని వర్క్ బుక్కులు పూర్తి చేయకపోతే మెమోలు జారీ చేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థి అకాడమిక్ పరంగా చదవాల్సిన విషయాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. అకాడమిక్ పరంగా విద్యార్థి చదవకపోయినా రాకపోయినా సంబంధిత పాఠశాలల బాధ్యతని అన్నారు. ప్రభుత్వంతో వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉపాధ్యాయులకు అనేక రకాల శిక్షణ కూడా ఇస్తుందని తెలిపారు. ప్రతి పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని ప్రతి హై స్కూల్లో ఇంటిగ్రేటెడ్ ప్లాట్ ప్యానెల్ ప్రతిరోజు వినియోగించేలా చూడాలని అన్నారు.

నాడు నేడులో భాగంగా కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం హెచ్చించిందని పనులు త్వరలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు ప్రతి పాఠశాలలోనూ మినరల్ వాటర్ సదుపాయం కల్పించామని పాఠశాల ఆవరణలో తరగతి గదులు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు విద్యార్థులు స్కూలు యూనిఫారం జెవికె కిట్టు తప్పనిసరిగా ఉపయోగించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం అచ్చంపేట యూపీ పాఠశాలలో విద్యార్థులు తరగతులు వారిగా చదవడం రాయడం వర్క్ బుక్కులు, డీఈవో పరిశీలించారు. అనంతరం నవర హై స్కూల్ పరిశీలించి విద్యార్థులు ఎంతవరకు చదువుతున్నారు పరిశీలించారు డీఈవో వెంట మండల విద్యాశాఖ అధికారి 2 పి పుల్లయ్య అచ్చంపేట, నవర ప్రధానోపాధ్యాయులు సత్యవతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి పాల సేకరణ ప్రక్రియ వేగవంతం

- కలెక్టర్ కె.మాధవీలత



కొవ్వూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో అమూల్ పాల సేకరణ కేంద్రాలు ద్వారా పాడి రైతుల నుంచి పాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలం నందమూరు గ్రామంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ మాధవీలత, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ్, లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లడుతూ, ప్రజల ఆర్థిక సాధికారిత పెంచే క్రమంలో అమూల్ కేంద్రాల ద్వారా పాలసేకరణ చేపట్టడం జరుగుతోందనీ అన్నారు. పాల సేకరణ కేంద్రాలు ద్వారా దళారుల ప్రేమేయం లేకుండా తగిన ధర చెల్లించడం జరుగుతుందనీ అన్నారు. ఇప్పటికీ కొవ్వూరు డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో 44 పాల సేకరణ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, నేడు మరో 42 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సుమారు 5 వేల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటు చేసిన 42 కేంద్రాల ద్వారా ఒకొక్క కేంద్రం ద్వారా రోజుకి 160 లీటర్ల పాలు సేకరణ లక్ష్యం సాధించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మాధవీలత పేర్కొన్నారు. చిట్యాల పాల శీతలీకరణ కేంద్రంలో 5 వేల లీటర్ల పాలు శీతలీకరణ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో కాపవరం బల్క్ మిల్క్ యూనిట్ అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందనీ అన్నారు.

రాజమండ్రి డివిజన్ పరిధిలో మార్చి ఒకటి నుంచి రెండూ బల్క్ మిల్క్ యూనిట్స్ భూపాల పట్నం, జంబూ పట్నం అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతోందనీ కలెక్టర్ మాధవీలత అన్నారు. రెండూ యూనిట్స్ పరిధిలో ఉన్న 9 మండలాల్లో జగనన్న పాల వెల్లువ ద్వారా 91 కేంద్రాల ద్వారా పాల సేకరణ ప్రక్రియ ప్రారంభించ ఉన్నట్లు తెలిపారు. రాజానగరం మండలం భూపాలపట్నం పరిధిలోని బల్క్ మిల్క్ యూనిట్స్ 46 పాల సేకరణ కేంద్రాలు , కోరుకొండ మండలం జంభు పట్నం బల్క్ మిల్క్ యూనిట్ పరిధిలో 45 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా పశు సంవర్ధక అధికారి డా.జి టి సత్య గోవింద్, ఇతర అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## 'అంగన్వాడీ' హామీలు తక్షణమే అమలు చేయాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్‌లు, హెల్పర్‌లు సమ్మె ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ శుక్రవారం డిమాండ్ చేశారు. శుక్రవారం రంపచోడవరంలో జిల్లా స్థాయి ఒక్కరోజు శిక్షణా తరగతులు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ 42 రోజులపాటు అంగన్వాడీలు విరోచిత పోరాటం చేసి అనేక డిమాండ్‌లు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. సమ్మె కాలంలో గ్రూప్ ఆఫ్ మంత్రులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ తదితరులు వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఆయన ఐసిడిఎస్, ఫైనాన్స్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారని, తక్షణమే సమ్మెకాలపు సమయానికి వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని యూనియన్ నాయకులకు మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అంగన్‌వాడీలకు సమ్మె సందర్భంగా అంగీకరించిన డిమాండ్లు అయిన జిఓ నెంబరు 47 సవరణ, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.50 వేల నుంచి రూ.1.2 లక్షలు, హెల్పర్‌ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు పెంచడం, 42 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు చెల్లించడం, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడం, అంగన్‌వాడీలు మృతి చెందితే మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతోపాటు ప్రధాన మంత్రి బీమా పథకం అమలు చేయాలని, సాధికారత సర్వేలో ఉద్యోగులు అనే పదాన్ని తొలగించి అంగన్‌వాడీలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరామన్నారు. సమ్మె కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారులు, యూనియన్ నాయకులతో కమిటీ వేసి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీల పెంపు, నాలుగు యాప్‌లను ఒకే యాప్ కింద మార్చాలనే అంశాలను పరిశీలించాలని కోరామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయడం, సెలవులు ఇవ్వాలని, అర్హత కలిగిన అంగన్‌వాడీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన ఆయా అంశాలన్నింటి పరిష్కారం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిదన్నారు. అంగన్వాడీ హెల్పర్లుకు వర్కర్లుగా ప్రమోషన్ తక్షణం అమలుచేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నిర్మల, సిఐటియు రంపచోడవరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వాణిశ్రీ, పి.వెంకట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు కె.రామలక్ష్మి, కె.రాణి, కె.మంగాయమ్మ, కె.వెంకట లక్ష్మి, బేబి ప్రసూన, కె.నాగదేవి, పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

### జనసేన తరపున మాలలకు ఒక సీటు కేటాయించాలి

-బొంతా శ్యామ్ రవిప్రకాష్



కొవ్వూరు,మేజర్‌న్యూస్ : రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో ఉన్న కొవ్వూరు, గోపాలపురం రిజర్వుడు నియోజకవర్గాలలో ఒక సీటును జనసేన పార్టీ తరపున మాలలకు కేటాయించాలని మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ కోరారు. గతంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాల సామాజిక వర్గానికి చెందిన మొట్టమొదటి దివంగత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య నివాసాన్ని సందర్శించడం జరిగిందన్నారు. దానితో పాటు కోటి రూపాయలతో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మాల సామాజిక వర్గానికి చెందిన సంజీవయ్యను గుర్తించుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. మాలలకు ఈ రెండు నియోజకవర్గ లలోఒకదాన్ని కేటాయించి సమూచిత స్థానం కల్పించాలని కోరారు. ఇదే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు మద్దతూ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్టంలో దళిత వర్గాలపై దాడులు అత్యాచారలు హత్యలు పెరిగి పోయాయాని తెలిపారు. వాటిని అరికట్టడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ దాడులు హత్యలపై దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు కనీసం మాట్లాడక పోవడం దుర్మార్గం అన్నారు. రానున్న ఎన్నికలో ప్రభుత్వవ్యతిరేక ఓట్లు జనసేన పార్టీకి రావాలంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలకు ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## మన్యం బిడ్డకు అరుదైన గౌరవం



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : మన్యం బిడ్డ, ప్రముఖ న్యాయవాది ట్రైబల్ యూత్ ఆల్ ఇండియా కన్వెన్షన్ ప్రతినిధిగా జాతీయ స్థాయిలో పాల్గొనే అద్భుతమైన అవకాశం కూనవరం మండలానికి చెందిన ప్రముఖ న్యాయవాది ముడివి రవితేజ హాజరయ్యే అవకాశం(దక్కడం) రావడంతో మన్యం పులకించింది. ఏజెన్సీ ఆనందించింది. వివరాల్లోకి వెళితే!ఈనెల 25 తారీకున ముంబై వేదికగా మహారాష్ట్రలో జరిగేఈ కార్యక్రమానికి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆదివాసీ ప్రజల,యువజన,సమస్యల మీద అధ్యానం చేయనున్నారు.ఈ అరుదైన గౌరవాన్ని ముడివి రవితేజకు,దక్కడంతో ఏజెన్సీ వాసులు,ప్రముఖులువిద్యావేత్తలు, ఉద్యోగులు,మేధావులు,సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ అందరు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలుకు ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు, మరుగు దొడ్లు, వికలాంగులకు ర్యాంపు లు నిర్మాణం వంటివి కల్పించేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీ నూరు శాతం జరగాలని, ఈ సర్వీసెస్ కోసం ప్రజలనుండి వసూలు చేసే సొమ్ము జాప్యం లేకుండా ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని, ఆధార్ ప్రత్యేక క్యాంప్‌లో ప్రజల బయోమెట్రిక్ డేటా అప్డేట్ చేయాలని డిజిటల్ అసిస్టెంట్స్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ బాధిత కుటుంబానికి రూ.12 వేలు సాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండల పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల వయస్సున్న పి.మీనాక్షికి లివర్, కిడ్నీ ఫెయిల్యూర్ అయినవి. ఆపరేషన్ కొరకు రూ.7 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. శనివారం అక్షయ సేవా సంస్థని సహాయం కోరారు. సంస్థ నుండి రూ.10 వేలు, బి.రామసత్య నాథ్ రూ.500, పి.పురుషోత్తం రూ.500, కోట సూర్య కుమారి రూ.500, కొండ్రెడ్డి సత్తిబాబు రూ.500 అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతులు మీదుగా గోపాలపురం మీనాక్షి కుటుంబ సభ్యులకు అందించారు.

# శాటిలైట్ సిటీలో రు.2.3 కోట్ల చేపట్టిన భవనాలు ప్రారంభం

**– 4 సచివాలయాలు,రైతు భరోసా కేంద్రం,వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభించిన మంత్రి వేణు గోపాలకృష్ణ**
**– నాలుగున్నర సంవత్సరాలలో ప్రజల ముంగిటికే గ్రామ పరి పాలన వ్యవస్థను తీసుకుని వొచ్చిన సిఎం వైయస్ జగన్**
**– రాజ్యాంగబద్ధంగా ప్రజా స్వామ్యంలో సంక్షేమ పథకాల ప్రయోజనం అర్హత కలిగిన లబ్ధిదారునికి అందిస్తున్నాం**
**– మంత్రి వేణుగోపాలకృష్ణ**





**రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నాలుగున్నర సంవత్సరాలలో ప్రజలకు చేరువు చేసి పరిపాలన సంస్కరణలను ప్రజలు ముంగిటికే అందిస్తున్న నిజమైన నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా ఇన్చార్జ్ మంత్రి , రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి రూరల్ మండలంలోని శాటిలైట్ సిటీ గ్రామంలో రు. 2.3 కోట్ల నిర్మించిన భవనాలను మంత్రి స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ నాడు దేశానికి స్వతంత్రాన్ని సముపార్జించిన మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యాన్ని కోరుకున్నారని, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని అక్కడ పరిపాలన విభాగాలు సక్రమముగా పని చేయాలని మహాత్మా గాంధీ కోరుకున్నారని మంత్రి తెలిపారు. దేశంలో సామాన్యుడు – సంపన్నుడు అనే వ్యత్యాసం లేకుండా సముచిత స్థానాలను కల్పించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ స్వరాజ్య పాలనే లక్ష్యంగా కాలనా సంస్కరణలో భాగంగా శశివాలయాలు, వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం సాటిలైట్ సిటీ గ్రామంలో 4 సచివాలయాలు, నాలుగు రైతు భరోసా కేంద్రాలు, నాలుగు వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే పరిపాలను తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యం అయినట్లు స్పష్టం చేశారు. నేడు రాజమండ్రి రూరల్ మండలం సాటిలైట్ సిటీ గ్రామంలో రు. 160 లక్షలతో నాలుగు గ్రామ సచివాలయాలు, రు.21.80 లక్షలతో ఒక రైతు భరోసా కేంద్రం, రు.20.80 లక్షలతో ఒక వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవన సముదాయాలను ఈరోజు ప్రారంభించినట్లు తెలిపారు . పాలన వ్యవస్థ ద్వారా ప్రజలు ముంగిటకే సేవలు అందిస్తున్న ప్రభుత్వ భవనాల సముదాయాన్ని ప్రజలకు అంకితం చేయటం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి వేణు గోపాలకృష్ణ తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అందుకున్న నాడే నిజమైన ప్రజాస్వామ్యం, రాజ్యాంగబద్ధ పాలన అని మంత్రి వేణు గోపాల్ స్పష్టం చేశారు. 15 సంవత్సరాలు గా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందని అందువలన అనేక సమస్యలతో నియోజక వర్గంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తెలిపారు. నేను పాలకుడును కాదని మీ సేవకుడు మాత్రమే నని, మీకు సేవ చేసేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతానికి నన్ను కోఆర్డినేటర్ నియమించారని మంత్రి చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. శ్రీనివాసరావు ఏఈ సంపత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీ ఈ శ్రీనివాస్ బాబు, పంచాయతీ కార్యదర్శి టి కృష్ణ, మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచి ఆర్. రమణమ్మ, మాజీ ఉపసర్పంచ్ బొమ్ము శ్రీను, కడవకల్లు వెంకటేశ్వరరావు, కాకరపల్లి అప్పారావు, సచివాలయ కన్వీనర్లు సఫారీ నాయుడు,బత్తిన అప్పారావు, దత్త సాయి, గాదె అనురాధ, పగడాల లక్ష్మణరావు, కొత్త గోవిందరెడ్డి,పుచ్చ గోవిందరెడ్డి, కుడిపూడి పద్మ, చిలుకూరి మనోహర్, ప్రభు గొర్రెల రమణ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఆధార్ అప్డేట్ క్యాంప్



**అల్లవరం,మేజర్‌న్యూస్:** యెంట్రు కోనగ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం "ఆధార్అప్డేట్" క్యాంపును ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి ఎ.శ్రీరామ చంద్ర మూర్తి, పంచా యతీ సిబ్బంది పి.వేమలరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుకి మురుగు నీరు మళ్లింపు

**– దుర్గంధం నీరుతో నింపి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు**



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురంలో చేపట్టిన చెరువుఅభివృద్ధిపనుల్లోనాణ్యత ప్రమణాలు పాటించకుండా ఇష్టానుసారంగా పనులుచేపట్టినగుత్తేదారుఅధికారులు ప్రారంభోత్సవంలో కూడా తమ మురికి బుద్దిని చాటుకున్నారని గ్రామస్తులు ఎద్దేవా చేస్తున్నారు. రుడా (రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు కావడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న చెరువును వాకింగ్ ట్రాక్‌గా నిర్మించారు. అయితే ఈ నెల 25న చెరువును ప్రారంభించేందుకు అధికారులు హడావిడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువును పరిశుభ్రమైన నీటితో నింపవలసి వుండగా గ్రామంలోని డ్రైనేజిలో పారుతున్న నీటిని చెరువుకి మళ్లించారని పలువురు విమర్శిస్తున్నారు. చెరువులో మురుకు నీటితో నింపడంతో దుర్గంధం వెదజల్లుతుందని వాపోతున్నారు. దుర్గంధం నీటిని బయటకు మళ్లి ంచి శుభ్రమైననీటితో చెరువు నింపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఖండవల్లిలో మహిళా డైరీ సహకార సంఘం ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో ఫిబ్రవరి 23వ తేదీ శుక్రవారం జగనన్న పాల వెల్లువ విస్తరణ కార్యక్రమంలో భాగంగా మహిళా డైరీ సహకార సంగం ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఖండవల్లి వెటర్నరీ డాక్టర్ సల్మా మాట్లాడుతూ ఒక్కో సంఘానికి రోజుకు 160 లీటర్ల పాలు లక్ష్యం గ 11 మంది మహిళా రైతులతో ఒక సంగం గ ఏర్పడి, ఒక సెక్రటరీని నియమించుకొని వారి యొక్క గ్రామాల్లో ఉ : 6:00 నుండి 9:00 , సా : 6:00 నుండి 9:00 వరుకు పాల సేకరణ చెయ్యబడుతుంది అన్నారు. సేకరించిన పాలకు ప్రతి పది రోజులకు నగదు మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. వాలంటీర్స్ చేసిన సర్వే లో పాడి పశువులు వున్నా ప్రతి రైతు అర్హులె. పాడి రైతుకి గిట్టుబాటు ధర లక్ష్యంగ గరిష్టంగా లీటర్‌కి 110 రూపాయలు (వెన్న , ఎస్ఎన్ఎఫ్) బట్టి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్ తో పాటు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి కె.హిమ మహేశ్వరి, పశువైద్యాధికారిని శ్రీమతి ఎస్.కె.సల్మా , పంచాయతీ కార్యదర్శి ఏ.లక్ష్మి నారాయణ పాడి రైతులు , ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# రైతాంగ డిమాండ్లను తక్షణమే మోడీ పరిష్కరించాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జ్యోతులు మార్కెట్ వద్ద కార్యాలయంలో ఎన్.ఎఫ్.సి.ఎల్. కాంట్రాక్ట్ హమాలి వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది, ముందుగా ఢిల్లీ పోరాటంలో మరణించిన రైతుకు, గాయపడిన రైతులకు సంఘీభావం తెలియజేశారు. అనంతరం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు రంబాల సతీష్ మాట్లాడుతూ రైతులు తమ తీరని డిమాండ్ల సాధనకు ఢిల్లీ వైపు సాగిన చలో ఢిల్లీ ఆరంభమైనప్పటిన ుండి మోడీ ప్రభుత్వం అడుగడుగునా రైతులకు అడ్డంకులు సృష్టిస్తూ భద్రతా బలగాలతో రైతులపై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే, ఈ సందర్భంగా శుభకరం సింగ్ అనే యువరైతును పొట్టను పెట్టుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీను మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, పంట రుణమాఫీ చేయాలని ప్రధానమైన డిమాండ్లను కోరుతున్నారు, దేశంలో అత్యధిక సంపద సృష్టిస్తున్నటువంటి రైతన్నలకు నష్టం కలిగించే విధానాలను మోడీ ముందుకు తీసుకు వెళుతున్నాడని, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా దేశ సంపదను వనరులను ప్రైవేట్ వ్యక్తులకు ధారధత్తం చేస్తున్నారని, కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీలు చేస్తూ రైతులకు మాత్రం తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈశ్వరరావు, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఎం.పార్టీ అధ్వర్యంలో నిరసన



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** నిరంకుశ విధానాలు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు,తీసుకువచ్చి అన్నదాతల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బి.జె.పి. ప్రభుత్వాన్ని గద్దె దించాలని, సి.పి.ఎం.పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లి సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సి.పి.ఎం,పార్టీ జిల్లానాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ హర్యానాపట్టణంలో తమ న్యాయమైన హక్కులు సమస్యల సాదనకు శాంతియుత పద్దతుల్లో ఆందోళన చేస్తున్న,రైతులపై భాష్ప వాయువు,రబ్బర్ తూటాలను,ప్రయోగించడం, హేయమైన చర్యగా ఆయన ఖండించారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రేఖపల్లి సెంటర్లో నాయకులు బి.జె.పి,ప్రభుత్వ నిరంకుశ దోరణి వలన దేశానికి అన్నం పెట్టే రైతులుపై ఇటువంటి దుచ్చర్యలకు పాల్పడడం అన్యాయం మని ఆయన విమర్శించారు.ఈఆందోళనలో యువరైతు ప్రాణాలు కోల్పోయాడని ఇదేనా మీ రైతు సాధికారిత ప్రభుత్వం అని ఏద్దేవా! చేశారు. తక్షణంరైతుకుటుంబాన్ని ఆదుకోవాలని రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు. రైతువ్యతిరేకి బి.జె.పి,విధానాలు నసించాలని,కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని నినాదాలు చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తమవైఖరి మార్చుక్కోవాలని, లేదంటే రాబోయే రోజుల్లో యావత్ రైతాంగం ఏకంగా! ఐక్యంగా! ఉద్యమాలను రూపొందిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు,నాయకులు రైతు సంఘాల సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, కుంజ నాగిరెడ్డి, వడ్లధి రమేష్, గుండేపూడి లక్ష్మణరావు, సిహెచ్ సుబ్బారావు,నాళ్లారపు ప్రకాష్ రావు,సోడి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరుపొందిన జగన్మోహన్ రెడ్డిని దీవించండి

**– వైసీపీ ఇంచార్జ్ దొరబాబు**



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రివైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు పొందారని దేశం గర్వించదగ్గ,ఇతరరాష్ట్రాలన్నీ అనుసరించదగిన ఒకగొప్పవాలంటీర్ వ్యవస్థనుప్రవేశపెట్టి,ఆదర్శ ముఖ్యమంత్రిగాచరిత్రకెక్కారని,అటువంటిగొప్పవ్యవస్థలో పాలుపంచుకుంటున్న వాలంటీర్లందరికీ ప్రజల తరపున అభినందనలు తెలుపుతున్నానని పెద్దాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. సామర్లకోట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు కనబరుస్తున్న వాలంటీర్లకు పురస్కారాలు అందించే "వాలంటీర్లకు వందనం" కార్యక్రమానికి దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా శుక్రవారం సాయంత్రం హాజరయ్యారు.తొలుత కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రసంగించగా, కొంత మంది వాలంటీర్లు తమ అనుభవాలను తెలిపారు.అనంతరం "సేవామిత్ర,సేవారత్న,సేవావజ్ర" పురస్కారాలకు ఎంపికైన సామర్లకోట మండలానికి చెందిన వాలంటీర్లను దొరబాబు చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి,ప్రశంసాపత్రాలు,పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు. జడ్పీటీసీ వెలిశెట్టి అమృత,రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావుఎంపీడీవోశ్యామ్ కుమార్ సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం రాజమహేంద్రవరానికి చెందిన కలువ వి.ఎన్.ఎస్. చంద్రకాంత్, కె.వి.ఎన్.ఎల్. ప్రత్యూష దంపతులు రూ.51,116లు విరాళం అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది, స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ స్థాపించి 119వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ బ్లడ్ బ్యాంక్ నందు శుక్రవారం సాయంత్రం రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు ఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి రోటరీ ద్వారా సహాయ సహకార అందిస్తూ సమాజాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మా క్లబ్ సభ్యులు 15వసారి మోహన్ రక్తదానం చేయడం గొప్ప విషయం అని చెప్పారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేందుకు దోహదపడుతుందని అన్నారు. నేటికీ రక్తదానంపై అపోహ ఉండడం దురదృష్టకరమని, ప్రతిఒక్కరు మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదాన నిర్వహించాల్సిందిగా కోరారు. సీనియర్ రోటరీ సభ్యులు బ్లూస్టార్ రవి మాట్లాడుతూ రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్బు అనేక సేవా కార్యక్రమాలు గత 8 మాసాలుగా నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను నెరవేస్తోందని కొనియాడారు. ఈ క్లబ్ ఆధ్వర్యంలో శుభ పరిణామమని, కేవలం 28 మంది సభ్యులతో ఉన్న ఈ క్లబ్బు సేవా కార్యక్రమాలు నిర్వహణలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు, క్లబ్బు కార్యదర్శి స్వామి శేఖర్, సంయుక్త కార్యదర్శి డి. వి.ఎస్. శ్రీలక్ష్మి, క్లబ్బు వ్యవస్థాపక అధ్యక్షులు కె.సూర్యనారాయణ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్యాణ మండపాలకు నిధులు తీసుకువచ్చింది నేనే


**– పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ హయాంలో కళ్యాణ మండపాల నిమిత్తం నిధులు తీసుకువచ్చి, స్థలాలు కేటాయించి శంకుస్థాపనలు చేశామని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పిఠాపురం పట్టణం మరియు నియోజకవర్గం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు నడిపించానని, నియోజకవర్గం మొత్తం 27 కాపు కళ్యాణ మండపాలకు నిధులు కేటాయించామని, పిఠాపురం పట్టణంలో కాపు కళ్యాణ మండపం నిమిత్తం రూ. 6కోట్లు విలువ గల స్థలంతో పాటుగా రూ. 50లక్షలు నిధులు మంజూరు, బీసీ కళ్యాణ మండపానికి స్థలం తో పాటుగా నిధులు కేటాయింపు, దళిత సోదరులకు అంబేద్కర్ భవన్ కు స్థలంతో పాటు నిధులు, వైశ్య, బ్రాహ్మణులకు ఒక్కొక్క కేటరిగికి 50 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిదులును దుర్వినియోగం చేసి దారి మళ్ళించారని, నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవడం మానేసిన నాయకులు ఎన్నికల ముందు లేనిపోని వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఓట్లు కోసం మండపాల స్థలాలు చదును చేసి, మున్సిపాల్ సర్క్యులర్ మార్చి, శిలాఫలకాలు పగలుగొట్టి... ఈ ప్రభుత్వం చేసినట్టు ప్రజలను ఓట్లు కోసమే నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్య

**– మండల విద్యాశాఖ అధికారి శివరామకృష్ణయ్య**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్ల ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై. శివరామకృష్ణయ్య వెల్లడించారు. ఆయన వివరాల అందిస్తూ దారిద్ర్య రేఖ దిగునన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ వర్గ పిల్లలు, అనాధలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని తెలిపారు.తమ నివాస ప్రాంతాలకు సమీపంలోని ఐబి, సీబీఎస్ఈ, ఐసిఎస్ఈ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న ప్రైవేట్ ఆన్ – ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశానికి అర్హులన్నారు. ఈనెల 23 వతేదీ నుంచి మార్చి నెల 14వ తేదీలోగా మీ సేవ లేదా మీ దగ్గరలో గల సచివాలము లేదా నెట్ సెంటర్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ ఆధార్, ఇతర ధృవ పత్రాలతో (జనన ధృవీ కరణ పత్రము) వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004258599 ను సంప్రదించాలని ఎంఈఓ వై శివరామకృష్ణయ్య తెలిపారు.

# 21వ డివిజన్‌లో 'మీకోసం జనసేన'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేనపార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ శుక్రవారం 21వ డివిజన్ జె.రామారావుపేటలోని పద్మశాలీ కుటుంబాలవారిని కలిసి మీకోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఒకనాడు కాకినాడ అన్నిరకాల కులవృత్తులవారితో సుభిక్షంగా ఉండేదనీ, కానీ గత అయిదు సంవత్సరముల కాలంగా కులవృత్తులు క్షీణించే పరిస్థితిలోకి జారాయనీ, కారణం ప్రభుత్వం వీరిని ప్రోత్సహించకపోవడమే అన్నారు. పరిశ్రమలు లేవు, ఉపాధి లేదు, స్వయంగా వారి కాళ్ళమీద నిలబడటానికి ప్రభుత్వ సహకారం లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. జనసేనపార్టీ ఒకటే ఆలోచన అనీ ప్రతి మహిళా మహిళాసాధికారతతో ఆర్థికంగా నిలబడాలి అని, వారికి దేవుడిచ్చిన వరం చేతిలో నైపుణ్యం ఉండటమనీ, వీరికి కావలిసిన మగ్గాలు, మెటీరియల్ని సహకారసంఘాల ద్వారా అందించే ఏర్పాటు జనసేనపార్టీ చేయబోతోందన్నారు. కాకినాడలో ఎనిమిదివేల పద్మశాలీ కుటుంబాలు ఉన్నప్పటికీ కూడా ఒకేఒక మగ్గం నడవడం, మిగిలినవారు పేదరికం వల్ల నిర్వహించలేకపోవడం మనసు కలచివేస్తోందన్నారు. వీరు బయటకు వేరే పనులకు వెళ్ళడం దురదృష్టమనీ, అదికూడా ఒక్క రొయ్యల ఫేక్టరీలో తప్ప మరెక్కడా రావడం లేదన్నారు. కాకినాడలో మహిళలకి స్వయం ఉపాధి కల్పించేలా జనసేన పార్టీ ప్రోత్సహిస్తుందన్నారు. కాకినాడలో అన్ని కులవృత్తులు కూడా అభివృద్ధి చెందాలనీ, వీరిద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా పైకి రావడానికి జనసేన ప్రభుత్వం కృషిచేస్తుందని హామీ ఇచ్చారు. వీరికి పక్కాగృహాలతోపాటూ మగ్గంతో నేసుకునేలా వెసులుబాటు ఉండేలా చూస్తామని తెలిపుతూ అందరికీ మంచిరోజులు వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దుగ్గిన బాబి, చేనేత కార్మికులు వదిగే లక్ష్మీ, వదిగే గోపీనాథ్, జనసేన నాయకులు శివాజీ యాదవ్, దాలిపర్తి చిన్ని, 35 వార్డు జనసేన అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారిగా మజ్జి కృష్ణారావు

**– జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సాధారణ బదిలీలో భాగంగా విజయనగరం జిల్లా, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారిగా పనిచేస్తున్న మజ్జి కృష్ణారావు కాకినాడ జిల్లా, నూతన జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుక్రవారం కాకినాడ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, డిఆర్ఓ డి.తిప్పే నాయక్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు.

## 2024లో పెద్దాపురం ఎమ్మెల్యే గెలిచేది నేనే: దొరబాబు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు ఖాయమని దవులూరి దొరబాబు ధీమా వ్యక్తంచేశారు. తన ప్రత్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప కే తెలుగుదేశం పార్టీ మళ్ళీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆ దేవునిని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు.ఆయన ఆరోగ్యం సరిగా లేదని అదే పార్టీకి చెందిన నాయకులు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని అన్నారు ఐతే ఆయన ఆరోగ్యం బాగుండి తన ప్రత్యర్థిగా నిలబడితే గెలుపు తనదేనని,అలాగే తన ప్రత్యర్థి గా ఎవరు నిలబడిన తాను గెలవడానికి సిద్దంగా ఉన్నానని దొరబాబు పేర్కొన్నారు. ప్రతాప్ నియోజకవర్గం రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చినరాజప్ప ఈసారి టిక్కెట్ విషయంలో డైలా మాలో పడ్డారని పెద్దాపురం టికెట్ నాదే నాదే అని తరచూ ప్రకటించే పరిస్థితిలో చిన్న రాజప్ప ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గా రాజప్ప మీద గెలవాలని ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు దొరబాబు వాలంటీర్ల పురస్కారాలు ప్రధాన సభలో ప్రకటించారు.

## జిల్లాలో గ్రూప్ 2 పరిక్షలకు 53 కేంద్రాలు




**– పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి**
**– సమావేశానికి హాజరైన ఏపిపి ఎస్సి అధికారులు**
**– ఆదివారం పరీక్షలకు హాజరు కానున్న 18501 మంది అభ్యర్థులు**
**– ఉదయం 10.30నుంచి మ 1.00 వరకు పరీక్షలు**
**– డిఆర్వో నరసింహులు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో ఫిబ్రవరి 25 వ తేదీ ఆదివారం 53 పరీక్షా కేంద్రాలలో ఏపిపిఏస్సి గ్రూప్ 2 పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకుఆయాకాలేజీల యాజమాన్యాలు, రూట్ అధికారులు నిబద్ధత కలిగి విధులను నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు తెలియ చేశారు. శుక్రవారం ఉదయం కలక్టరేట్‌లో గ్రూప్ 2 పరిక్షల నిర్వహణా నేపథ్యంలో సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్, యజమన్యాలతో, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు/ ఇన్విజిలేటర్లు/ రూట్ ఆఫీసర్లు/ లైజన్ ఆఫీసర్లు/ పరిశీలకులతో ఎపిపిఎస్సిఅధికారులతో కూడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో జి.నరసింహులు మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 వ తేదీ ఆదివారం తూర్పు గోదావరి జిల్లాలో 53 పరీక్షా కేంద్రాలలో గ్రూప్ 2 ఎపిపి ఎస్సి పరిక్షల నిర్వహణా నేపథ్యంలో 18,501 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహించే 765 తరగతి గదులలో మౌలిక సదుపాయాలు, పకడ్బందీ చేయాలన్నారు. పెద్ద ఎత్తున ఈపరీక్షలకు అభ్యర్థులు హజరు కానున్నట్లు, ఆయా కేంద్రాలలోహాజరయ్యేఅభ్యర్థులకుఅనుగుణంగాఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 10.30నుంచిమ.1.00గంటలవరకు పరీక్షల జరుగుతాయని, అభ్యర్థులు గంట ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. రాజమండ్రి డివిజన్ లో 35 కేంద్రాలు, కొవ్వూరు డివిజన్ లో 18 కేంద్రాలలో పరీక్షలకు అభ్యర్థులు హజరు కానున్నా దృష్ట్యా ఆయా కేంద్రాల కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు , ఇన్విజిలేటర్లు , రూట్ ఆఫీసర్లు , లైజన్ ఆఫీసర్లు , పరిశీలకులు తగిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

ఆదివారం నిర్వహించే పరీక్షలు ఉ.10.00 నుంచి మ .1.00 వరకు నిర్వహిస్తామని అభ్యర్థులు తప్పని సరిగా ఉ.9.00 గంటల లోగా కేంద్రానికి చేరుకోవాలని ఎపిపీ ఎస్సి అధికారులు విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్థులను అనుమతించే సమయంలో పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ఫ్రిస్కింగ్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కేంద్రాలలో తరగతి గదుల వద్ద త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తగిన పోలీసులు సిబ్బందిని నియమించాలని, నగర పాలక సంస్థ , పంచాయతీ అధికారులు సానిటేషన్, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్దం చెయ్యలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అనుమతించమని , తనిఖీ చేసే సిబ్బందికి సహకరించాలన్నారు.

**–అభ్యర్థులకు ముఖ్య సూచికలు:**

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 15 నిమిషాలకి ముందే వారికి కేటాయించినా సీట్లలో కూర్చోవాలి. ఉదయం 9.30 నుంచి ఉ.10.15 వరకు అభ్యర్థుల హాల్ టికెట్స్.. గుర్తింపు కార్డులను పరిశీలించి నిర్ధారణ చేరుకున్న తదుపరి అనుమతించడం జరుగుతుంది.పరీక్షా సమయం పూర్తి అయిన తరువాత మాత్రమే అభ్యర్థులను బయటకి పంపడం జరుగుతుంది. అభ్యర్థులను హాల్ టికెట్ లని అనుసరించి సంబందించిన పరీక్షా కేంద్రంలోకి మాత్రమే అనుమతించడం జరుగుతుంది. వేరొక కేంద్రం లోకి అనుమతించడం జరుగదు. ఓ ఎమ్ ఆర్ లో ముద్రిత మైన అభ్యర్ధి కి సంబందించి బయో డేటా అనుసరించు సవరణకి నామినల్ రోల్‌లో అనుమతించడం జరుగుతుంది. మీడియా వారినీ ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడం జరుగదు. అభ్యర్థులు టెస్ట్ బుక్లెట్ పై వారి హాల్ టికెట్ నంబర్ ఖచ్చితంగా రాయాలి. ఈ సమావేశానికి ఎపిపి ఎస్సి సెక్షన్ ఆఫీసర్ శివ నారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శి కుమార్ రాజా , కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు , రూట్ ఆఫీసర్లు , లైజన్ ఆఫీసర్లు , పరీక్షల నిర్వహణా పరిశీలకుల, జిల్లా, మండల స్థాయి అధికారులు హజరయ్యారు. సంభందిత కాలేజి ప్రిన్సిపల్స్, సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావులమ్మ 21వ ఏకాహ మహోత్సవము



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** కె.పెదపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి రావులమ్మ అమ్మవారి 21వ ఏకాహ మహోత్సవము శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నుండి ఏకాహం జరిపారు. కడియపులంక వారిచే పూల అలంకరణ, గంగలకుర్రు అగ్రహారం వారిచే సౌండ్ అండ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటల నుండి గ్రామ అడపడుచులచే దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు.

## ఎన్నికల విధులకు సమాయత్తం కండి

**– ఈఆర్వో సీతారామారావు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావాలని పెద్దాపురం నియోజకవర్గ ఈఆర్వో జె.సీతారామారావు ఎన్నికల సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఈఆర్వో జె.సీతారామారావు, డిఎస్పి కె.లతాకుమారిల ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఆర్వో సీతారామారావు తెలుపుతూ పోలింగ్, ఓటింగ్ సహా ఎన్నికల విధులను కేటగిరిలుగా విభజించి విధులను అప్పగించడం జరుగుతుందని, ఆయా విధులలో ఉన్న అధికారులు, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని ఆయన సూచించారు. తదనంతరం ఈఆర్వో సీతారామారావు, డిఎస్పి కె.లతాకుమారిలు సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నియామవళిలో పాటించవలసిన విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు డిఎల్‌పిఓ ఎం.బాలామణి, ఎడిఎ ఎన్.దైవకుమార్, సిఐ వై.రవికుమార్, ఎస్సై వెలుగుల సురేష్, మౌనిక, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ మూర్తి, ఇరిగేషన్ ఏఇ వీరబాబు, మున్సిపల్ డిఇ, ఏఇలు ఆదినారాయణ, జీవకృష్ణప్రసాద్, హార్టికల్చర్ అధికారిణి ఎన్.సుజాత, మత్స్యశాఖ ఎఫ్‌డిఓ ప్రకాశరావు, పలువురు సెక్టోరియల్ అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్డీఓ కార్యాలయ డిటి భానుకుమార్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో ఆదిత్ 2కె24 మేనేజ్మెంట్ ఫెస్ట్ ప్రారంభం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం లోని స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో 'ఆదిత్ 2కె24' మేనేజ్మెంట్ ఫెస్ట్ ఘనంగా ప్రారంభమైనదని కళాశాల డైరెక్టర్ డా. ఎన్. సుగుణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా త్రివిక్రమ్ పొట్లూరి హెడ్, స్ట్రాటజీ మరియు గ్రోత్ విల్ట్బూర్డ్ సొల్యూషన్స్, హైదరాబాద్ విచ్చేసి పాల్గొన్నారు. ఆదిత్ 2కే 24యందు మొదటిరోజు (ఫిబ్రవరి 23 తేదీన) ఫైనాన్స్, మార్కెటింగ్, మానవ వనరులు (హెచ్ ఆర్), బిజినెస్ ప్లాన్ యంగ్ మేనేజర్ బిజినెస్ క్విజ్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలుపుతూ ముఖ్య అతిధి శ్రీ త్రివిక్రమ్ పొట్లూరి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్నా కాలానుగుణంగా తమ కార్య సాధన కొరకు అధునాతన టెక్నాలజీని, 'ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) పూర్తి స్థాయిలో పరిజ్ఞానం ను అందిపుచ్చు కొన్నప్పుడు మాత్రమే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ డా. ఎన్. సుగుణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి మేనేజ్మెంట్ ఫెస్ట్ లలో ప్రత్యక్షంగా పాల్గొని వారి పరిజ్ఞానం ను ఇచ్చి పుచ్చుకోవడానికి ఎంతగానో దోహద పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆదిత్ 2కె24 ఫెస్ట్ నకు దేశం నలుమూలల నుండి విద్యార్థులు విచ్చేసి పాల్గొనడం ఆనందదాయకం అని తెలుపుతూ విద్యార్థులు వారు ఎంచుకున్న ఈవెంట్ యందు పాల్గొని ప్రతిభ చూపి బహుమతులని గెలుపొందే అవకాశాలను ప్రతి ఒక్కరికి కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విజయవంతం చేసారు.

## పెద్దపులి దాడిలో మరణించిన మేకలు

**– మాతంగిమెట్ట, కరగపాడు ప్రాంతాల్లో పులి సంచరించినట్లు అధికారులు గుర్తింపు**
**– ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**గోపాలపురం, మేజర్ న్యూస్:** గోపాలపురం మండలం కరకపాడు పంచాయితీ పరిధిలోని బుచ్చియ్యపాలెం గ్రామస్తుడు బోమ్మిన బాబురావు అనే రైతుకు చెందిన రెండు మేకలు పెద్దపులి పీక కొరికి చంపింది అని, వాటిని తినలేదు అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. మండలంలోని పలు ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులు పర్యటించారు.పులిని పట్టుకోవడం కోసం నిఘాను ఏర్పాటు చేశామని చెప్పారు. గురువారం సాయంత్రం మలకపల్లి గ్రామ సమీపమున వుందని అంచనా వేయగా శుక్రవారం ఉదయానికి గోపాలపురం మండలంలోని మతంగమ్మ మెట్ట, నందిగుడెం గ్రామాల మీదుగా కరకపాడు అటవీ ప్రాంతంచేరిందని తెలిపారు. ప్రస్తుతం పెద్ద పులి కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నము అని, అతి త్వరలో పాపికొండల అభయారణ్యం లోకి చెరవచ్చునని ఒక అంచనా వేస్తున్నామని తెలిపారు. చుట్టు ప్రక్కల ఉన్న గ్రామల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇళ్లకే పరిమితమవ్వాలని హెచ్చరికలు జారీ చేశారు, పొగాకు తోటలలో పొగాకు ఆకుకొట్లకు వెళ్ళేవారు అతి జాగ్రత్తగా వుండాలని తెలిపారు. కుదిరితే మానుకోవాలని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలవరం రేంజ్ అధికారి దావీదురాజు, సిబ్బంది వేణుగోపాల్, కార్తిక్, శ్రీను, వన్యప్రాణి సంరక్షణ సిబ్బంది వారుపాల్గొన్నారు. పులి సంచారం లేకుండా అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## పాఠశాల భవనం నిర్మించక ముందే నిధులు స్వాహా

**– 'నాడు-నేడు' నిధులు దోపిడిపై విచారణకు డిమాండ్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తికాకుండానే 'నాడు నేడు' నిధులు స్వాహా చేస్తున్నారని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మారేడుమిల్లి మండలం దొరచింతలపాలెం పంచాయతీ దారవాడ గ్రామంలో నాడు-నేడు నిధులు దుర్వినియోగం జరిగినట్టు జనసేన నాయకులు చారపు వెంకటరాయుడు ఆరోపించారు. దారవాడ గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేయకుండానే నాడు-నేడు నిధులు స్వాహా చేసినట్లు తెలుస్తోందన్నారు. దారవాడ గ్రామంలో ఎంపీపీ పాఠశాల భవనం నిర్మాణం కోసం నాడు-నేడు నిధులు రూ.25 లక్షలు మంజూరు అయినట్టు తెలిపారు. అయితే పాఠశాల భవనం నిర్మాణం పునాదుల్లోనే ఆగిపోగా విద్యా కమిటీ చైర్మన్‌కు తెలియకుండా స్కూల్ భవనం నిర్మించినట్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని, ఈ విషయంలో అధికారులు చేతివాటంగా సుమారు రూ.20 లక్షలు దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. గత నలభై సంవత్సరాలుగా గ్రామంలో గిరిజన పెద్దలు తాటాకులతో నిర్మించిన గుడిసలోనే స్కూల్ నడుస్తుందని తెలిపారు.

నాడు-నేడు పథకంలో స్కూల్ భవనం మంజూరు అయిందని రూ.20లక్షలు ఖర్చు చేసామని చెప్పి పునాదుల్లోనే పాఠశాల భవనాన్ని నిలిపేసి గిరిజన బిడ్డలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. కేవలం సంక్షేమ పథకాలపై ప్రచార ఆర్భాటం తప్ప గిరిజన సమస్యలు పట్టవు అనడానికి ఇటువంటి సంఘటనలే సాక్ష్యమని జనసేన నాయకులు చారపు వెంకటరాయుడు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని, దారవాడలో స్కూల్ భవనాన్ని తక్షణమే నిర్మించాలని గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు తరపున రంపచోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చారపు వెంకటరాయుడు డిమాండ్ చేస్తున్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన





కాకినాడ,మేజర్‌న్యూస్ : సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రం కాకినాడలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి విశేష స్పందన లభించింది. కాకినాడ కు చెందిన వ్యాపారవేత్త సానా సతీష్‌బాబు తన సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ద్వారా గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు కాకినాడ జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కాకినాడ కేంద్రంగా జాబ్ మేళాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సానా సతీష్‌బాబు బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ప్రోక్సోలేరా ప్రతినిధులను సంప్రదించి కాకినాడ జిల్లా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకురావాలని విన్నవించగా సంస్థ ప్రతినిధులు కాకినాడలో రెండు రోజులపాటు జాబ్‌మేళా నిర్వహించేందుకు అంగీకరించారు. దీంతో ఫౌండేషన్ ప్రతినిధులు ముందస్తుగా కాకినాడ జిల్లావ్యాప్తంగా గత కొన్నిరోజులుగా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైనవారి వివరాలు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారు. జాబ్‌మేళా తొలిరోజు శుక్రవారం సుమారు 280 మంది వ్రాతపరీక్షకు హాజరవ్వగా, అందులో ప్రతిభ కనబరిచిన 25 మందిని ఎంపిక చేసి వారికి తదుపరి టెక్నికల్ టెస్ట్‌లు, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండో రోజు మరో 300 మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి కూడా వ్రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి అదేరోజు అందరికీ కన్ఫర్మేషన్ లెటర్ లు అందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సానా సతీష్‌బాబు చేస్తున్న కృషి మరువలేనిదని ఈ సందర్భంగా నిరుద్యోగ యువత కొనియాడారు. జాబ్‌మేళాకు హాజరైన యువతకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఫౌండేషన్ ప్రతినిధులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోక్సోలేరా సంస్థ సి.ఓ.ఓ. మోహన్ రాఘవేంద్ర, వైస్ ప్రెసిడెంట్ కె.గురుప్రసాద్, డైరెక్టర్ శ్రీనివాసరావు, సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## ఇర్రిపాకలో జరిగే కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకానికి కులమతాలకు పార్టీలకు అతీతంగా ఆహ్వానం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి మార్చి ఏడో తేదీ వరకు కోటి పార్థివ లింగ మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్న సంగతి విధితమే. ఈ మహారుద్రాభిషేకానికి కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిని, రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాని, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డిని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి కి రాజానగరం జనసేన ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణని , రాజమండ్రి రూరల్ జనసేన ఇన్చార్జి కందుల దుర్గేష్ ని, కోనేరు మురళిని, రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ని, మండపేట జనసేన ఇన్చార్జి వేగుళ్ల లీలా కృష్ణ ని, ఆదిరెడ్డి వాసుని, పంతం కొండలరావుని, స్వయంగా కలుసుకుని రుద్రాభిషేక ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒకే చోట ఎక్కడ కోటి మట్టిలింగాలు తయారుచేసి ఒకే చోట మహా కుంభాభిషేకం చేయడం జరగలేదని అటువంటి మహత్తర కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ కుటుంబం ఇర్రి పాకలో ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో 11 రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక పీఠం నుంచి పీఠాధిపతి వస్తారని భక్తి ప్రవచనాలు, ఆధ్యాత్మిక వేద మంత్రాలతో ఆ ప్రాంతమంతా ఘోషిస్తుందని కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఆ పరమశివుడు కృపకు పాత్రులు అవుతారని తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు.

## జగ్గంపేట సత్యవేణి పేటకు చెందిన 100 కుటుంబాలు వైసిపికి రాజీనామా, టిడిపిలో చేరిక

**– జగ్గంపేట నియోజకవర్గంలో రోజురోజుకీ దూరం అవుతున్న వైసీపీ క్యాడర్ బలమైన శక్తిగా టిడిపి**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలో రోజురోజుకీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ దూరమవుతు టిడిపిలోకి చేరడంతో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా జగ్గంపేట నియోజకవర్గం తయారవుతుంది అనడానికి నిదర్శనం రోజురోజు పార్టీ లోకి చేరుతున్న చేరికలే నిదర్శనం శుక్రవారం జగ్గంపేట సత్యవేణి పేటకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోరుకుర్తి రాజు, ఈడిశెట్టి కొండ, లోడగళ్ళ రాంబాబు, వైభోగుల బాబ్జి, తదితర సుమారు 100 కుటుంబాలు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పార్టీ కండువాలతో సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో నన్ను గెలిపిస్తే నాలుగు ప్రధాన అంశాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు, ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తానని, భావితరాల బంగారు భవిష్యత్తుకు యూనివర్సిటీ స్థాయి విశ్వవిద్యాలయం తీసుకొస్తానని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం భారీ పరిశ్రమలు తీసుకొస్తానని, ఈ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడానికి కార్పొరేట్ స్థాయి హాస్పటల్ తీసుకొస్తానని అన్నారు. జగన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పరిపాలన ప్రజలందరూ గమనిస్తున్నారని 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు వసూలు చేస్తున్న వైసిపి పాలనకు చమర గీతం పాడడానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పటానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వైభోగుల కొండబాబు యాదవ్, సుంకవిల్లి రాజు, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, కుంచే తాతాజీ, పిలా మహేష్, నే దూరి గణేష్, దేగల సత్తిబాబు కురుమళ్ళ నాగేశ్వరరావు, ఎస్ వి ప్రసాద్, వెలిశెట్టి బుజ్జి ,సాంబత్తుల చంద్రశేఖర్, పాలచర్ల సత్యనారాయణ, నండ్ల చిరంజీవి, సంగిరెడ్డి రమేష్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, యల్లమిల్లి సీఎం, తు మ్మల కిషోర్, కోడూరి రమేష్, పలివెల ఏసు రాజు, పాలు బాబు, గెద్దాడ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

